# గ్రామ సభ ముసాయిదా తీర్మానము

## తెల్లరాళ్ళపల్లె పంచాయతీ, యాదమరి మండలం, చిత్తూరు జిల్లా.

ఈ రోజు అనగా తేది: 06.10.2014 న చిత్తూరు జిల్లా, చిత్తూరు పశ్చిమ అటవీ రేంజి పరిధిలోని **పరదరామి రిజర్వ్ ఫారెస్టు, 155 కమ్మపల్లె బీట్** నందు కంపార్టుమెంట్ నెంబరు:212లో 4.90 హెక్టార్ల విస్తీర్ణంలో గ్రానైట్ క్వారీ నిమిత్తమై **మెసర్స్ సాయి జోషిత గ్రానైట్స్, పీలేరు, చిత్తూరు జిల్లా** వారు పెట్టుకున్న ధరఖాస్తు గురించి గ్రామ సభలో తీర్మానము ప్రవేశ పెట్టుట జరిగినది.

**సదరు తీర్మాణంపై సభ్యులందరితోను చర్చలు జరిగినవి:**

1. **మెసర్స్ సాయి జోషిత గ్రానైట్స్, పీలేరు, చిత్తూరు జిల్లా** వారు ధరఖాస్తు చేసుకున్న 4.90 హెక్టార్లు విస్తీర్ణం పరదరామి రిజర్వ్ ఫారెస్ట్‌లో వున్నది. సదరు విస్తీర్ణము గల పరదరామి రిజర్వ్ ఫారెస్టు కమ్యూనిటీ ఫారెస్ట్ పరిధిలో, దాని అభివృద్ధి లేదా సంరక్షణ మరియు వ్యాపార రీత్యా సంరక్షణ పరిధిలోకి రాదు.
2. షెడ్యూల్డ్ కులముల మరియు తెగల వారికి వ్యవసాయ భూములు కేటాయింపునకు గాని నివాసము కల్పించుటకు గాని పనికి రాదు. సదరు ఏరియాలో అటువంటి ప్రతిపాదనలు ఏమి ఈ గ్రామ పరిధిలో లేవు.
3. సదరు భూమి ఏ విధమైన నిమ్న జాతులు మరియు ఇతర ఆధీనములో గానీ, ఆక్రమణలో గానీ లేదు.
4. సదరు **మెసర్స్ సాయి జోషిత గ్రానైట్స్, పీలేరు, చిత్తూరు జిల్లా** యాజమాన్యము ఈ గ్రామ సభకు సమర్పించిన ప్రతిపాదనలను సభ్యులంతా పరిశీలించడమైనది.
5. అటవీ హక్కుల చట్ట పరిగణనలోకి తీసుకొని పై విషయములను సభలో కూలంకషంగా చర్చించి **మెసర్స్ సాయి జోషిత గ్రానైట్స్, పీలేరు, చిత్తూరు జిల్లా** వారికి **పరదరామి రిజర్వ్ ఫారెస్ట్, 155 కమ్మపల్లె బీట్‌**లో 4.90 హెక్టార్ల విస్తీర్ణము ఫారెస్ట్ భూమిని గ్రానైట్ క్వారీ కొరకు కేటాయించుటలో ఏ విధమైన అభ్యంతరములు లేవని తీర్మానించడమైనది. ఈ తీర్మాన సభ సమయము నందు గ్రామములోని 50 శాతం మంది గ్రామస్థులు హాజరై తీర్మానమునకు వారి అంగీకారము తెలియపరచినారు.

ఇట్లు

సర్పంచ్ మరియు

**తెల్లరాళ్ళపల్లె పంచాయతీ** గ్రామస్థులు

యాదమరి మండలం.

B. Gnandha

K. గోవిందరాజులు

T) దొరస్వామి

దమోదరనాయుడు
SARPANCH
Thellarallapalle Grampanchayat
Yadamari (Mdl), Chittoor.Dt